# వ్యాస కౌముది



## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు



## 123
## మహాత్మా గాంధి-29

### నాటాల్ రాష్ట్రంలో Zulu ప్రజల తిరుగుబాటు, గాంధీజీ సేవ

Johannesbarg (Transavaal రాష్ట్రం) లో స్థిరపడ్డాను అని గాంధీజీ అనుకునేలోపల నాటాల్ లో ఒక ఘోర సంఘటన జరిగింది. అది అచ్చట ప్రభుత్వం మీద '*జులు*' (Zulu) ప్రజల తిరుగుబాటు చేయ టం.

నాటాల్ రాష్ట్రంలో బ్రిటిష్ వలస ప్రభుత్వం 1906 లో ఫిబ్రవరి మొదటి వారంలో 'జులు' ప్రజల మీద నెలకు £1 అధిక పన్ను విధించింది. అప్పటికే చాలా అధిక పన్నుల భారంతో సతమతమవుతున్న *జులు* ప్రజలు దీనిని వ్యతిరేకించి 1906 లో ఫిబ్రవరి మొదటి వారంలో తిరుగుబాటు లేవదీశారు. ఆ తిరు గుబాటులో Richmond పట్టణం సమీపంలో ఇద్దరు తెల్ల అధికారులు చంపబడ్డారు. వెంటనే ప్రభుత్వ సైనికులు '*జులు*' ప్రజల మీద తుపాకులు, ఫిరంగులు పేల్చారు. ఈ కాల్పులలో 3,000--4,000 *జులు* ప్రజ లు మరణించారు. అంతేగాక 7,000 మంది జైలులో పెట్టబడ్డారు; 4,000 మంది కొరడాలతో కొట్టబడ్డారు.

గాయపడి, తీవ్ర బాధలతో ఉన్న ***జులు*** ప్రజలకు సహాయం చేయటానికి గాంధీజీ వెంటనే డర్బన్ నగరం వెళ్లారు. అచ్చట ***జులు*** ప్రజల బాధలను తట్టుకోలేక ఆయన నాటాల్ రాష్ట్రం గవర్నర్ Henry McCallum కు ఒక విజ్ఞాపన చేశారు. అది 'నాటాల్ భారతీయులు ఒక Ambulance Corps ఏర్పాటు చేసి *జులు* ప్రజలకు సేవ చేయటానికి సిద్ధంగా ఉన్నారు; దీనికి అవసరమయిన అనుమతి ఇవ్వండి.' ఈ విజ్ఞాపనను గవర్నర్ మన్నించి అనుమతి ఇవ్వటం జరిగింది.

ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే గాంధీజీ ఒక ‘Stretcher Bearer’ దళంతో పాటు 24-మంది భారతీయులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. నాటాల్ ప్రధాన వైద్యాధికారి ‘Sargeant Major’ అనే తాత్కాలిక హోదా గాంధీజీకి ఇచ్చి గాయపడ్డ జులు ప్రజలకు సేవచేసేందుకు మార్గం చూపాడు.

ఈ భారతీయ దళం 6 వారాల పాటు రాష్ట్రం అంతా తిరిగి గాయపడ్డ వేలాది ***జులు*** ప్రజల గాయాలకు కట్లు కట్టటం, మందులు ఇవ్వటం, శవాలను పూడ్చి పెట్టటం, మొదలగు సేవా కార్యాలను సమర్ధవంతంగా నిర్వహించింది. ఈ దళం చేస్తున్న సేవను ప్రధాన వైద్యాధికారి ఎంతో సంతోషించి ఈ సేవకులకు “మిమ్ములను దేవుడు పంపించినట్లుగా ఉంది. మీరు చేసిన సేవ చేయటానికి శ్వేతజాతీ యులు ముందుకు రారు. మీ సేవకు నా హృదయపూర్వక అభినందనలు” అని వెల్లడించారు.

***జులు ప్రజలకు తమ దళం చేసిన సేవ గురించి గాంధీజీ ఇలా వివరించారు.***

**“కొంతమంది కొరడాదెబ్బలు తిన్న *జులు* ఖైదీల తీవ్రమైన పుండ్లను మేము కడిగి వాటికి మందు రాసి కట్లు కట్టే వాళ్ళం. నాకు అంతకుముందు ఒక సంవత్సరం పాటు Dr Booth హాస్పిటల్ లో తీసుకున్న శిక్షణ అనుభవం ఈ సమయంలో ఉపయోగపడింది. వారిని stretchers లో ఉంచి భుజాలమీద మా శిబిరానికి మోసుకుని వచ్చాము. ఒక్కొక్కసారి రోజుకు 40 మైళ్ళు మోసుకువచ్చేవాళ్ళం. మేము ఎక్కడికి వెళ్ళినా మేము దేవుడి పని (God's work) చేస్తున్నట్లే భావించాము. స్నేహపూర్వకంగా, అమాయకంగా ఉండే ఈ *జులు* ప్రజల కష్ట సమయంలో మేము నర్సులు వలె సేవ చేయటం దేవుడు మాకు ఇచ్చిన వరంగా భావించాము.”**

**“ఈ *జులు* ప్రజల తిరుగుబాటు ద్వారా నాకు వచ్చిన కొత్త అనుభవాలు నా ఆలోచనాధోరణిలో మార్పు తీసుకువచ్చాయి. *జులు* తిరుగుబాటుదారుల, అమాయక ప్రజల మీద ఇంగ్లీషు సైనికులు విచక్షణారహితంగా జరిపిన దాడులు ఈ శ్వేతజాతీయులమీద నాకు ఉన్న అభిప్రాయంలో మార్పులు చోటుచేసుకున్నాయి.”**

## సత్యాగ్రహం పుట్టుక

*జులు* ప్రజల సమస్య సద్దుమణిగిన తరువాత గాంధీజీ నాటాల్ నుంచి 1906 సంవత్సరం ఆగస్టు రెండ వ వారంలో Johannesburg తిరిగి రావటం జరిగింది. ఆగస్టు 22 వ తేదీన ట్రాన్సవాల్ (Transvaal) ప్రభుత్వం తన అధికార పత్రిక (Gazette) లో ఒక నిర్ణయం (Ordinance) వెల్లడించింది. ఆ నిర్ణయం అమలు పరిస్తే దక్షిణ ఆఫ్రికాలో ఉన్న భారతీయుల సంపూర్ణ వినాశనానికి దారి తీస్తుంది.

ఈ నిర్ణయం ప్రకారం ట్రాన్సవాల్ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి భారతీయుడు (పురుషులు, స్త్రీలు, 8 ఏళ్ళు పైబడిన పిల్లలు) Registrar of Asiatics కార్యాలయంలో తమ పేరు నమోదు చేసుకుని ఒక ధ్రువీకరణ పత్రం (సర్టిఫికెట్)

తీసుకోవాలి. ఇది తీసుకునే ముందు ప్రతి వ్యక్తి దరఖాస్తు పత్రంలో తన పేరు, నివాసం, కులం, పుట్టిన తేదీ, వయస్సు, మొదలగు వివరాలతో పాటు అన్ని వేళ్ళ ముద్రలు ఇవ్వా లి. క్రొత్త సర్టిఫికెట్ పొందిన వ్యక్తులు తమ వద్ద ఉన్న పాత సర్టిఫికెట్ లను Registrar కు స్వాధీనం చేయాలి. ఈ విధంగా దరఖాస్తు చేయని వ్యక్తి శిక్షార్హుడు. అట్టి వ్యక్తికి ప్రభుత్వం జరిమానా విధించవచ్చు, కారాగారంలో ఉంచవచ్చు, లేక దేశ బహిష్కరణ చేయవచ్చు. బహిరంగ ప్రజామార్గాలలో నడిచే వ్యక్తి దగ్గర ధ్రువీకరణ పత్రం ఉండి తీరాలి. పోలీసు అధికారులు ఈ వ్యక్తుల నివాసాలలోకి ప్రవేశించి ధ్రువీ కరణ పత్రాలను తనిఖీ చేసే అధికారం ఉంటుంది. ***గాంధీజీ దృష్టిలో ఇటువంటి కఠినమైన శాసనం ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదు.***

*ఈ ముఖ్య విషయం గురించి గాంధీజీ ఇలా వివరించారు:*

“మరుసటి రోజు నేను కొంతమంది భారతీయుల ప్రముఖులను సమావేశపరచి వారికి ఈ Ordinance లో ఉన్న ప్రతి పదం వివరించాను. ఈ Ordinance అందరినీ ఆశ్చర్యపరచింది. ఈ పరిస్థితి తీవ్రత గ్రహించిన తరువాత భారతీయులతో ఒక బహిరంగ సభ September 11 న (1906) జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు ఒక తీర్మానం చేయటం జరిగింది. దాని ప్రకారం ఈ Ordinance ను తీవ్రంగా వ్యతిరేకించటం; ఒక వేళ ఇది చట్టంగా రూపు దాల్చితే దీనిని ఉల్లంఘించటం; ఉల్లంఘించినందువల్ల విధించబడే జరిమానాలు అనుభవించటం.”

“మాలో ఎవ్వరికీ ఈ ప్రతిఘటనకు ఏ పేరు పెట్టాలో తెలియలేదు. అప్పుడు నా బంధువు, పుత్ర సమా నుడు ‘మగన్ లాల్ గాంధి’ దీనికి ‘*సదాగ్రహ*’ (Sadagraha) పదం సూచించాడు. దీని అర్థం: ‘firmness in (for) a good cause.’ అంటే ‘ఒక మంచి పనిలో దృఢత్వం. ఈ పదానికి స్పష్టత ఇవ్వటానికి '*సత్యాగ్రహ*' అని మార్చాను. గుజరాతీ భాషలో ఇది ‘పోరాటాన్ని’ సూచిస్తుంది. ఆ భాషలో ‘***Satya***’ అంటే: ‘Truth’; ‘Agraha’ అంటే: ‘Firmness’. అందువల్ల ఈ ‘*సత్యాగ్రహ*’ పదాన్ని ప్రవేశపెట్టి ఆపేరునే నిర్ణయించాను. యదార్థానికి ‘సత్యాగ్రహ’ పదం ‘శక్తి’ కి లేక ‘బలం’ కు పర్యాయ పదం. ఈ పదానికి అంకురార్పణ Johannesburg నగరంలో జరిగింది.”

“భారత స్వాతంత్ర సమరంలో నేను ‘Passive Resistance’ (నిష్క్రియాత్మకమైన ప్రతిఘటన) పదానికి బదులు ‘సత్యాగ్రహ’ పదాన్ని వాడాను. అప్పటినుంచి ఈ పదం భారత ప్రజల నోళ్ళల్లో నానటం మొదలయింది.”

గాంధీజీకి మీద దాడి (దౌర్జన్యం); జైలు శిక్ష

ట్రాన్సవాల్ లోని Asiatic Department అధికారులు తమ ప్రభుత్వం నిర్ణయాన్ని ఎవరూ ఉల్లంఘించ

కూడదు అని ఆదేశించింది. కాని కొంతమంది గాంధీజీతో సహా కొంతమంది ఉల్లంఘించిన భారతీయు లను పోలీసులు అరెస్టు చేశారు. దీనిని చూసి భారతీయ సంఘం సభ్యులందరు స్వచ్ఛందంగా జైళ్లకు వెళ్లి వాటిని నింపారు. గాంధీజీని 1908 వ సంవత్సరంలో జనవరి 10 వ తేదీన జైలులో పెట్టారు.

పోలీసులచేత అరెస్టు కాబడ్డవారు, స్వచ్ఛంధంగా అరెస్టు అయినవారు 15 రోజులు జైళ్లలో ఉన్న తరువాత ఈ అనూహ్య పరిణామాన్ని చూసి ప్రభుత్వం ఆందోళన చెంది వారితో చర్చలు ప్రారంభిం చింది. రాజీ ప్రతి పాదన ప్రకారం భారతీయులు స్వచ్ఛందంగానే నమోదుచేసుకోవచ్చు; వీరిలో అత్యధిక శాతం స్వచ్ఛందంగా నమోదు చేస్తే ప్రభుత్వం ప్రవేశపెట్టిన Black Act ను రద్దుచేసుకుంటుంది.

ఈ నూతన ప్రతిపాదన భారతీయులచేత అంగీరింపచేయటానికి గాంధీజీని Pretoria నగరం లోని Colonial Secretary గా ఉన్న General Smuts వద్దకు తీసుకువెళ్లటం జరిగింది. ఈ ఇరువురి మధ్య జరిగిన చర్చల తరువాత ప్రభుత్వం సూచించిన స్వచ్ఛంద (voluntary) నమోదు ప్రతిపాదన ఆమోదిం చబడింది. దాని ప్రకారం గాంధీజీతో భారతీయులందరిని జైళ్ల నుంచి మార్చి 12న ప్రభుత్వం విడుదల చేసింది. బయటకు వచ్చిన తరువాత గాంధీజీ తన దేశీయులకు ఈ ఒప్పందం గురించి వివరించారు.

*ఆ తరువాత జరిగిన పరిణామాలను గాంధీజీ ఇలా వివరించారు.*

“ఈ ప్రతిపాదన గురించి భారతీయ సోదరులకు నేను వివరించినప్పుడు ఇద్దరు ‘పఠాన్’ (Pathans) వ్యక్తులు వేళ్ళ ముద్రలు ఇచ్చే విషయంలో నామీద చాలా కోపంగా ఉన్నారు. మరుసటి రోజు మేము ఏర్పాటు చేసుకున్న Satyagraha Association కార్యాలయం వెళ్ళినప్పుడు పఠాన్ మిత్రుడు Mir Alam, అతనితో పాటు మరొక వ్యక్తి మా కార్యాలయం ప్రాంగణంలో నిలబడి ఉన్నారు. Alam నా ఖాతాదారు (client). అతను తన అన్ని వ్యవహా రాలలో నా సలహా తీసుకునేవాడు. అతను 6 అడుగుల పొడవు, భారీ కాయంతో బలిష్టంగా ఉంటాడు.”

“మేము ఒకరినొకరు చూసుకున్నప్పుడు ఎప్పుడూ నమస్కారం చేసే అతను మొదటిసారి నాకు నమ స్కారం చేయలేదు. అతనిలో సహజంగా ఉండే చిరునవ్వుకు బదులు కోపం గమనించి, అతనిలో ఏదో మార్పు వచ్చిందని గ్రహించాను. అతని కళ్ళల్లో కోపం పసిగట్టాను. నాతో పాటు కొంతమంది Asiatic రిజిస్ట్రేషన్ కార్యాల యానికి బయలుదేరారు. అతను, అతని సహచరులు మమ్ములను అనుసరించారు. నడుస్తూ వెళ్తున్నపుడు Mir Alam నా వద్దకు వచ్చి ‘ఎక్కడికి వెళ్తున్నారు?’ అని అడిగాడు.”

"అప్పుడు నేను 'రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మీద నా పది వ్రేళ్ళ ముద్రలు ఇవ్వాలనులనుకున్నాను. నీవు కూడా నాతో వస్తే సర్టిఫికెట్ మీద ని రెండు బొటన వ్రేళ్ళ ముద్రలు ఇచ్చిన తరువాత నా వ్రేళ్ళ ముద్ర లు ఇస్తాను' అని అంటున్నాను. ఈ వాక్యం పూర్తిచేసే లోపలే నా శిరస్సు మీద ఒక దుడ్డుకర్ర దెబ్బ బలంగా పడింది. నేను
'హే రామ్' అంటూ స్పృహ కోల్పోతూ నేలపై పడిపోయాను. ఆ తరువాత నాకు ఏమైం దో నాకు తెలీదు. Alam, అతని స్నేహితులు నా మీద దెబ్బలు వేసి, నన్ను తన్నటం మొదలుపెట్టారు."

"వెంటనే నా అనుచరులు యూసుఫ్, తంబి నాయుడు వాళ్ళను అడ్డగించబోతే వారిని కూడా Mir Alam, అతని స్నేహితులు కొట్టటం మొదలెట్టారు. ఈ గొడవను కొంతమంది యూరోపియనులు, ఇతరులు చూసి వీరిని పట్టుకున్నారు. వెంటనే పోలీసులు వచ్చి వారిని అరెస్టుచేసి తీసుకువెళ్లారు. స్పృహ కోల్పోయిన నన్ను నా అను చరులు సమీపంలో ఉన్న J.C. Gibson కార్యాలయానికి తీసుకువెళ్లారు. అక్కడ నేను స్పృహలోకి వచ్చాను. ఒక
తెలిసిన వ్యక్తి (Mr. Doke) నన్ను చూసి 'మీ పెదాలు, బుగ్గలు దారుణంగా ఉన్నాయి. పోలీసులు మిమ్ములను ఆసుపత్రికి తీసుకువెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు; మా ఇంటికి వెళ్తే నా భార్య, నేను బాగా సపర్యలు చేయగలము'
అని అన్నారు. అప్పుడు 'అయితే మీ ఇంటికే నన్ను తీసుకువెళ్ళండి' అని జవాబు ఇచ్చాను. ఈలోపల Asiatic కార్యాలయం రిజిస్ట్రారు (Mr. Chamney) వచ్చి ఒక బండిలో నన్ను ఒక మతాధికారి గృహానికి తీసుకువెళ్లి, వైద్యు డిని పిలిపించాడు. ఇది జరిగేటప్పుడు నేను రిజిస్ట్రారుతో '*నేను మీ కార్యాలయానికి వచ్చి వ్రేలిముద్రలు ఇచ్చి మొట్టమొదటి సర్టిఫికెట్ తీసుకోవాలనుకున్నాను. కాని దేవుడు వేరే విధంగా నిర్ణయించాడు. మీరు ఒక దరఖాస్తు పత్రాలు ఇస్తే వాటిని నేను పూర్తిచేసి ఇస్తాను. మీరు నాకు వెంటనే సర్టిఫికేట్ ఇవ్వండి*' అని కోరాను."

"రిజిస్ట్రార్ '*దానికి ఇప్పుడు తొందర ఏముంది? ఇప్పుడు వైద్యుడు వస్తారు. మీరు విశ్రాంతి తీసుకోండి.*
*అంతా సక్రమంగా జరుగుతుంది. నేను మీకే మొట్టమొదటి సర్టిఫికెట్ ఇస్తాను*' అని అన్నారు. నేను '*ఆలా కాదు. నేను బ్రతికి ఉన్నప్పుడే, దేవుడికి ఆమోదమయితే, మొదటి సర్టిఫికెట్ తీసుకోవాలని అనుకున్నాను. అందువల్ల మీరు దరఖాస్తు పత్రాలు ఇప్పుడే తీసుకు రండి*' అని ఆయనకు చెప్పాను."

"వెంటనే Mr. Chamney దరఖాస్తుపత్రాలు తీసుకురావటానికి బయటకు వెళ్ళాడు. అప్పుడు నేను Attorney-General కు ఒక ఉత్తరం వ్రాస్తూ అందులో '*నన్ను కొట్టినందుకు Mir Alam, ఇతరుల మీద అభియోగం చేయటం నాకు ఇష్టం లేదు; నన్ను వారిని వదిలి వేయండి*' అని కోరాను.

"కాని Johannesburg లోని యూరోపియనులు Attorney-General కు ఉత్తరం వ్రాశారు. అందులో 'గాంధీ కోరికను మన్నించక ఈ నేరస్థులకు కఠిన శిక్ష విధించమని' కోరారు. దీనికి కారణం ఏమిటంటే 'ఈదుర్మా

ర్గులు గాంధీని ఏకాంత స్థలంలో దాడి చేయలేదు; ఒక బహిరంగ ప్రదేశంలో అందరు చూస్తున్నప్పుడు ఆయనను కొట్టి తీవ్రంగా గాయపరిచారు. దీనికి సాక్ష్యం ఇవ్వటానికి చాలామంది ఆంగ్లేయులు సిద్ధంగా ఉన్నారు' అని పట్టు పట్టారు. వారి అభ్యర్ధనను Attorney-General మన్నించి Mir Alam, అతని అనుచరులకు మూడు నెలలు కఠిన కారాగారశిక్ష విధించారు."

"కొంత సేపటికి Mr. Chamney దరఖాస్తు పత్రాలు తీసుకు రాగానే వాటి మీద నా వ్రేళ్ళు నెప్పిగా ఉన్నా కష్టపడి వ్రేలు ముద్రలు వేశాను. నా బాధను చూసి Mr. Chamney కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. అంతకు ముందు ఆయనకు వ్యతిరేకంగా విమర్శిస్తూ కొన్ని వ్యాసాలు వ్రాశాను. ఆయన కళ్ళల్లో కన్నీరు చూసిన తరువాత పరిస్థితులు ఒక వ్యక్తి హృదయం కరిగిపోయేటట్లు చేస్తాయని అర్థమైంది."

**సత్యాగ్రహం పునఃప్రారంభం**

పైన చెప్పినట్లు ఎక్కువ మంది భారతీయులు స్వచ్ఛందంగా నమోదు చేసుకుంటే ప్రభుత్వం Asiatic Registration Act (Black Act) రద్దు చేయాలి. గాంధీజీతో సహా అందరు భారతీయులు స్వచ్ఛందంగానే నమోదుచేసుకున్నారు కాబట్టి చట్టాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. కాని భారతీయుల వ్యతిరేక తను పట్టించుకోకుండా General Smuts ఈ Black Act కు మరికొన్ని నిబంధలను జోడించి శాసనసభలో ప్రవేశపెట్టి ఆ బిల్లుకు శాశ్వత స్థితి కల్పించాడు. అది Transvaal Immigrants Restriction చట్టంగా పేరొం దింది. దీని వల్ల క్రొత్తగా దక్షిణ ఆఫ్రికా వచ్చే భారతీయులకు Transvaal రాష్ట్రంలో ప్రవేశార్హత లేదు. వారి లో అత్యధికులు దక్షిణ ఆఫ్రికాలోనే జన్మించినా వారు ఆరాష్ట్రంలో నివసించటానికి అనర్హులు.

ఈ కొత్త చట్టం గురించి తెలుసుకున్న గాంధీజీతో సహా భారతీయులు వెంటనే ప్రభుత్వానికి ఒక Ultimatum పంపించారు. అది "ఈ Asiatic బిల్లును వెనక్కి తీసుకోపోతే, భారతీయులు తమ వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలను (సర్టిఫికెట్లను) తగులబెట్టి బహిరంగంగా దహనవేడుకలు జరుపుకుంటారు. తరువాత జరిగే పరిణామాలను దృఢంగా ఎదుర్కొంటారు."

వెంటనే ఒక బహిరంగ ప్రదేశంలో సర్టిఫికెట్లను అగ్నికి ఆహుతి చేయటానికి గాంధీజీ నాయకత్వంలో భారతీయులు ఒక సభ జరిపారు. ఆ తరువాత ఆయన నాయకత్వంలోని Committee కి 2,000 పైచిలుకు సర్టిఫికెట్స్ సభ్యులు ఇవ్వగా వాటిని Yusuf Mian కిరోసిన్ నూనెలో ముంచి అగ్నికి ఆహుతి చేశాడు. మరికొంతమంది సభ్యులు తమ గృహాలకు వెళ్లి తెచ్చిన సర్టిఫికెట్లను ఆ నిప్పులలోకి విసిరి వేశారు. ఈ పరిణామమును చూసి ఇంగ్లీషు దినపత్రికలు ఈ సంఘటన గురించి వివరంగా వర్ణించాయి.

ఈ పరిస్థితిలో భారతీయులు తమ హక్కులు కాపాడుకోటానికి ఈ చట్టానికి వ్యతిరేకంగా సత్యా గ్రహం చేశారు. అందులో పాల్గొన్న భారతీయులు 1908 అక్టోబర్ లో ఉద్దేశ పూర్వకంగా Transvaal లో ప్రవేశించిన వెంటనే ప్రభుత్వం కారాగారంలో పెట్టింది. గాంధీజీని అదే నెలలో 10 వ తేదీన కారాగారంలో 3 నెలలు ఉంచింది. భారతీయులు నిర్వహిస్తున్న సత్యాగ్రహాలు, వారు అనుభవిస్తున్న కారాగార దండ నల పట్ల అంతర్జాతీయ వ్యతిరేకత వచ్చినందువల్ల గాంధీజీని, మరి కొంతమందిని ప్రభుత్వం జైలు నుంచి విడిచిపెట్టింది. ప్రభుత్వ అధికారులు మాతో రెండు సార్లు చర్చలు జరిపినా అవి విఫలమయి నాయి. చర్చలు విఫలమవటంతో గాంధీజీ, కొంతమందిని General Smuts మరోసారి (ఫిబ్రవరి 1909) జైలులో పెట్టించాడు ఈ మూడవ సారి ప్రభుత్వం ఆయనకు 3 నెలలు శిక్ష విధించింది

గాంధీజీ ద్వారా పరిస్థితులు తెలుసుకున్న శ్రీ గోపాలకృష్ణ గోఖలే 1911 వ సంవత్సరంలో ఇంగ్లాం డ్ వెళ్ళినప్పుడు అచ్చట Secretary of State for India (The Earl of Crewe) తో దక్షిణ ఆఫ్రికాలో భారతీ యులకు జరుగుతున్న అన్యాయాలను చర్చించి వాటిని పరిష్కరించమని కోరారు. ఆయన గోఖలేను దక్షిణ ఆఫ్రికా వెళ్ళమని ప్రోత్సహించి, Transvaal గవర్నర్ కు గోఖలేతో ఈ విషయం చర్చించి వెంటనే ఆ సమస్యను వెంటనే పరిష్కరించమని ఆదేశిస్తూ ఒక సందేశం పంపించాడు.

దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం, భారత సత్యాగ్రహుల మధ్య మధ్యవర్తిత్వం జరపటానికి శ్రీ గోఖలే 1912 లో అక్టోబర్ 24 వ తేదీన Johannesburg వచ్చారు. వెంటనే ఆయన దక్షిణ ఆఫ్రికా ప్రధాన మంత్రి General Botha, General Smuts తో సంప్రదింపులు జరిపారు. ప్రధాన మంత్రి Botha ఒక సంవత్సరం లోపల Black Act రద్దు చేయటానికి, £ 3 పన్ను నిర్మూలించటానికి వాగ్దానం చేశారు. కాని ఒక సంవత్సరం తరువాత కూడా Botha ఈ వాగ్దానం నెరవేర్చలేదు. గాంధీజీ వెంటనే ఈ వాగ్దానం ఉల్లంఘన గురించి గోఖలేకి తెలియజేశారు. అయినా ఏమి ఉపయోగం కలుగలేదు.

**క్రైస్తవులు కాని వారి వివాహాలు చెల్లవు**

దక్షిణ ఆఫ్రికా Cape Supreme Court జడ్జి Malcolm Searle 1913 లో మార్చి 14 న ఒక వ్యాజ్యం విచారించి ఒక చారిత్రాత్మిక తీర్పు ఇవ్వటం జరిగింది. అది: "**న్యాయసమ్మతమైన క్రైస్తవ ఆచారాల ప్రకారం జరగని వివాహాలు చెల్లవు.**"

1913లో అక్టోబర్ చివరలో దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం ఈ తీర్పును తమకు అనుగుణంగా మలచు కుని '***క్రైస్తవ ఆచారాల ప్రకారం జరగని వివాహాలు చెల్లవు***' అనే చట్టం రూపొందించింది. ఒక కలం పోటుతో హిందువుల, మహ్మదీయుల, జొరాస్ట్రియనుల వివాహాలు చట్టవిరుద్ధం అని ప్రభుత్వం వెల్ల డించింది. తద్వారా వివాహాలు చేసుకున్న

స్త్రీలు తమ భర్తలకు ఉంపుడుగత్తెల స్థాయికి దిగజారారు; వారి పిల్లలు ఆస్తిలో హక్కును కోల్పోయారు. ఈ నూతన చట్టం మహిళలకే, భర్తలకు కూడా భరించలేని పరిస్థితి కల్పించింది.

***ఈ చట్టం గురించి, తరువాత జరిగిన పరిణామాల గురించి గాంధీజీ ఇలా వివరించారు.***

"ఈ దారుణమైన స్థితిలో, అందులోనూ స్త్రీత్వానికి అత్యంత అవమానకర పరిస్థితిలో, సహనం అసా
ధ్యం. వెంటనే దృఢనిశ్చయంతో భారతీయులందరము సత్యాగ్రహం చేపట్టాలని నిర్ణయించాము. ఈ సత్యాగ్రహం లో పురుషులతో పాటు స్త్రీలను కూడా పాల్గొనమని ఆహ్వానించాము. వెంటనే పురుషులతో పాటు అత్యధిక సంఖ్యలో స్త్రీలు కూడా జైళ్లను నింపారు. నా సతీమణి కస్తూర్బాయి గాంధీ కూడా స్వచ్ఛందంగా జైలుపాలయింది. ఆమె 'న్యాయ సమ్మతంకాని, చట్టవిరుద్ధమైన భార్య అని చాటించుకోవటం కంటే నాకు జైలుకు వెళ్ళటం ఇష్టపడతాను' అని ప్రకటించింది.

అదే సమయంలో Newcastle పట్టణం సమీపంలో ఉన్న వేలాది గనుల కార్మికులు పనిముట్లను వదలి పెట్టి Newcastle వచ్చేశారు. ఈ వార్త తెలిసి నేను Phoenix నుంచి Newcastle వెళ్ళాను. ఈ వేలాది కార్మికులలో 5 వేల మందితో కూడిన 'సైన్యాన్ని' Transvaal తీసుకువెళ్లి జైళ్లలో నింపాను. అధికారులు వారితోపాటు నన్ను కూడా కఠిన కారాగారం లో November 11 నుంచి దాదాపు 8 నెలలు ఉంచారు. జైలులో ఉన్న కొంతమంది స్త్రీలు మరణించారు అందులో ముఖ్య వ్యక్తి Johannesburg చెందిన 'వల్లియ మ్మ ముదలియార్'. 16 ఏళ్ల వయస్సు ఉన్న ఈ పొడగరి జబ్బు పడి కొన్ని వరాల పాటు జైలులోనే ఉండి కుంగి కృశించి మరణించింది. ఒక దీర్ఘ వ్యాధితో బాధపడుతూ తాను జైలులోనే మరణించాలని భావిం చిన 'హర్బత్ సింగ్' కోరిక 1914లో జనవరి 5 వ తేదీన డర్బన్ జైలులో నెరవేరింది!"

"ఇంతమంది స్త్రీలను, పురుషులను యూనియన్ ప్రభుత్వం జైలుపాలు చేయటం, కొంత మంది మరణం ప్రపంచం అంతటా మార్మోగింది. ఈ అవమానకరమైన, ఇబ్బందికరమైన పరిస్థితిని Governor-General భరించలేక ముగ్గురు సభ్యులతో కూడిన కమిషన్ ను ఏర్పాటు చేయమని General Smuts ను ఆదేశించాడు. ఈ కమిషన్ జరిపిన చర్చలలో నన్ను ఆహ్వానించటం జరిగింది."

"ఈ చర్చలలో కమిషన్ కొన్ని నిర్ణయాలు చేసింది. అవి: 1. భారతీయుల మీద £ 3 టాక్స్ రద్దు; 2. భారతీయుల వివాహాలు (హిందువుల, మహమ్మదీయుల, జొరాస్ట్రియనుల) చట్టబద్ధంగా పరిగణిం చబడుతాయి; 3. దక్షిణ ఆఫ్రికాలో ప్రవేశించిన ప్రతి వ్యక్తికి బొటన వ్రేలు ముద్రలు ఉన్న నివాస ధృవీకరణ పత్రం ఇవ్వబడతాయి; 4. భారతీయులమీద ఉన్న అన్ని అభియోగాలు ఉపసంహరించిబడి, కారాగారా లనుంచి విడుదల చేయబడతారు; 5. చదువుకున్న భారతీయులకు దక్షిణ ఆఫ్రికా ప్రవేశ అనుమతి."

"1914 జనవరి 30 వ తేదీన General Smuts ఈ విషయాలన్నీ నాకు ఒక ఉత్తరంలో వ్రాసి నాకు పంపించాడు. ఈ నిర్ణయాలను నాతో పాటు భారతీయులందరు అందరు ఆమోదించారు. అలా మేము నిర్వహించిన సత్యాగ్రహ పోరాటం 8 ఏళ్ల తరువాత ముగించటం జరిగింది."

"ఆ సమయంలో లండన్ లో ఉన్న గోఖలే ఆహ్వానంతో నేను 1914 లో జులై 18 వ తేదీన భారత్ వెళ్ళటానికి వెళ్లే దారిలో ముందు లండన్ కు ఓడలో బయలుదేరాను. అనేక తీపి, చేదు అనుభవాలతో, అనుభూతులతో 21 ఏళ్ళు (1893–1914) దక్షిణ ఆఫ్రికాలో ఉన్న తరువాత తండ్రి లాంటి గోఖలే కోరిక మీద మాతృభూమికి సేవచేయాటానికి ఎదురుచూస్తూ భార్య, పిల్లలతో ప్రయాణించాను."



*45 ఏళ్ల వయస్సులో (1914 లో) మోహన్ దాస్ గాంధి, కస్తూరిబా గాంధి*

--------------*సశేషం*--------------

భారతదేశంలో గాంధీజీ నిర్వహించిన ఘన కార్యాలగురించి వచ్చే సంచికనుంచి తెలుసుకుందాము.

COMMENTS

.